


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

గురువారం | 25 డిసెంబర్ 2025

పేజీలు 8




# "లోకల్"లో 'సై'కిల్' టార్గెట్

-గ్రూపుల గోలతో కేడర్‌లో అసంతృప్తి

-ఉమ్మడి అన్నమయ్య జిల్లాలో గేర్ మార్చిన వైసీపీ

-న్యూట్రల్ లో కూటమి

-పదవులు, పంపకాలు, నమోదులు, అప్లోడ్‌లు అంటూ కూటమి నాయకుల టైంపాస్

-యాక్టివేట్ మోడ్‌లో వైసీపీ

-లోకల్ ఫైట్‌కు సిద్ధం అవుతున్న ఫ్యాన్

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** 2024 ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా వైసిపికి దారుణ ఓటమిలో 11 సీట్లు వస్తే రాజంపేట పార్లమెంటులో మార్గం మూడు అసెంబ్లీ తో పార్లమెంటును కూడా గెలుచుకోవడం చూస్తుంటే వైసీపీకి ఉమ్మడి అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట పార్లమెంట్ లో ఎంత పట్టు ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఎంత జిల్లా కడపలో కూడా పార్లమెంట్తో పాటు రెండు అసెంబ్లీ నియోజకవర్గాలు గెలవడం కంటే ఒక అసెంబ్లీ స్థానాన్ని ఎక్కువగా గెలిచిన రాజంపేట పార్లమెంటుకు వైసిపి ఎంత ప్రాధాన్యత ఇస్తుందో, ఇక్కడ నాయకులు పార్టీలో ఎలాంటి పాత్ర పోషిస్తున్నారో స్పష్టంగా అర్థం అవుతుంది. అయితే 2024 ఎన్నికలలో ఓటమి కి ప్రతీకారం తీర్చుకునేలా 2029 సార్వత్రిక ఎన్నికల వరకు వేచి చూడకుండా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలోనే సత్తా చాటాలని వైసిపి పావులు కదుపతుంది. రాజంపేట నియోజకవర్గంలో అన్ని నియోజకవర్గాలలో వైసీపీకి బలమైన కేడర్ తో పాటు నాయకులు ఉన్నారు. గ్రామ గ్రామాన బూతు స్థాయిలో పార్టీకి అండగా నిలబడి నాయకులు, కార్యకర్తలకు కొదవేలేదు. అందుకే ఈసారి లోకల్ వారిలో కూటమిని బోల్తా కొట్టించి స్థానిక సంస్థల ఎన్నికలలో అయితే ఈ సాధించి 2029 ఎన్నికలలో రాజంపేట పార్లమెంటులో తిరుగులేని మెజార్టీ సాధించేందుకు ఫ్యాన్ పార్టీ నేతలు గ్రౌండ్ ప్రిపేర్ చేస్తున్నారనీ ఇటీవల నాయకులు చేస్తున్న కార్యక్రమాలు చూస్తే స్పష్టంగా అర్థం అవుతుంది.

**ఉమ్మడి అన్నమయ్య జిల్లా లోకల్‌లో సై"కిల్" అయ్యేలా వైసీపీ పార్టీ నాయకులు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. కడప జిల్లా తర్వాత జగన్ మోహన్ రెడ్డికి అత్యంత నమ్మకమైన వారు, వైసీపీకి బలమైన నాయకులు ఉన్న జిల్లా ఏదంటే ఉమ్మడి అన్నమయ్య జిల్లా. 2024 సార్వత్రిక ఎన్నికల తర్వాత ఘోర ఓటమి ని జీరి?ంచుకొని ప్రస్తుతం లోకల్ వార్‌లో సైకిల్‌తో పాటు కూట మి పక్షాల ను చిత్తు చేసి 2029 ఎన్నికల ముందే వైసీపీ క్యాడర్లో జోష్ నింపేందుకు వైసిపి అధినేత మరియు అన్నమయ్య జిల్లాలలో ముఖ్య నేతలు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. అందుకే జిల్లాల్లో తమ గేర్ మార్చి లోకల్ వార్ కు సైన్యాన్ని సిద్ధం చేసే పనులు వైసిపి చక చక పావులు కదుపుతున్నట్లు నాయకులతో చూస్తుంటే స్పష్టంగా అర్థం అవుతుంది.**

## వైసిపి టాప్ గేర్

రాజంపేట పార్లమెంటులో వైసిపి గేర్ మార్చి టాప్ గేర్ లో వెళ్తుంది. ప్రభుత్వ వ్యతిరేక విధానాలతో పాటు ఎప్పటికప్పుడు తమ నాయకులను కార్యకర్తలను కాపాడుకుంటూ కూటమి పార్టీలోకి నేతలు ఎవరు వెళ్లకుండా అటు కూటమి నాయకులను కూడా వైసీపీలోకి తీసుకువచ్చేలా పక్కా గాలం రెడీ చేసి ముందుకు వెళ్తున్నారు. రాజంపేట పార్లమెంటులో వైసిపి లో జగన్ తర్వాత అంత ప్రాముఖ్యత గల నేతలుగా పేరుపొందిన రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి తో పాటు పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మరియు గత ఎన్నికల్లో ఓటమి చెందిన మాజీ రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డిలు అన్ని నియోజకవర్గాలలో క్యాడర్ ను బలోపేతం చేస్తూ కూటమి నాయకులకు చెప్పి పెడుతూ స్థానిక ఎన్నికల్లో అధికార పక్షాన్ని ముఖ్యంగా సైకిల్ పార్టీని మట్టి కల్పించేలా ప్రణాళికల సిద్ధం చేశారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

## కూటమిలో కుమ్ములాటలు

ఒకవైపు దారుణ ఓటమి తర్వాత కూడా తిరిగి జనాల్లోకి వెళ్లి స్థానిక ఎన్నికల్లో సంచలనాలు నమోదు చేయాలని వైసిపి పార్టీ నాయకులు ముందుకు వెళ్తుంటే, అఖండ మెజార్టీతో గెలిచిన కూటమి పార్టీ నాయకులు మాత్రం నేటికీ నియోజకవర్గం లుకలుకలు, పదవులు, పంపకాలు, అసంత ృప్తులు, నమోదులతోనే కాలం గడిపేస్తున్నారు. ముఖ్యంగా 2024 ఎన్నికల విజయం తాలూకు చాలా నియోజకవర్గాలలో గ్రామాలలోని కార్యకర్తలలో కనిపించడం లేదనీ కూటమి నాయకులు కార్యకర్తలు బహిరంగంగా అసంత ృప్తి

మిగతా 2లో

# పెద్ద సారు రాక,, చిన్న సార్ల కేక

-జిల్లా అధికారి రాకతో చక చకా మరమ్మత్తులు

-మండలంలో పేరుకుపోయిన విద్యుత్ శాఖ మరమ్మతులు

-ఇష్టారాజ్య అధికారులతో తలనొప్పులు

**చిట్వేలి, మేజర్ న్యూస్:** చిట్వేలి మండలంలో విద్యుత్ శాఖలో హడావుడి తప్ప ప్రభుత్వం నిబంధనల ప్రకారం జరుగుతున్నవన్నీ ఏమన్నా ఉన్నాయా అంటే అంతా డొల్లే.అన్ని చేస్తున్నట్లే కనపడతాయి తప్ప ఒక్కటైనా నిబంధనల ప్రకారం చేసిన విద్యుత్ శాఖ పనులు ఏమాత్రం కనపడవు. ఇది చిట్వేలి మండలంలో సాగుతున్న ఆ శాఖలో నిర్లక్ష్యపు తంతు.విద్యుత్ శాఖకు సంబంధించిన జిల్లా పెద్ద అధికారి చిట్వేల్ మండలానికి వస్తుండడంతో మండలంలో ఉన్న చిన్న సార్లు ఇద్దరు





హడావుడి చేసి చిట్వేలి లో ఉన్న సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కార్యక్రమాన్ని చేపట్టి పెద్ద సారు వచ్చే సరికి అన్ని చక్కదిద్ది, ఈ పనులని చూసి ఆశ్చర్యపోయేలా చేసేసారు. పరిశీలనకు వచ్చిన ఆ శాఖ పెద్ద సారు క్షుణ?ంగా అన్ని గమనించారు.ఓ అధికారికి నీ సీట్ ఎక్కడా అని కూడా అడిగాడు. మేమిద్దరం ఒకే చోట కూర్చుంటున్నాము అని సమాధానం చెప్పి మాటలు దాటవేశారు. ఇప్పుడు ఆ శాఖలో ఉన్న జిల్లా పెద్ద సారు వీళ్ళపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు సమాచారం. సంవత్సరాలు తరబడి వినియోగదారుల కు నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తూ ఉన్నత స్థాయి అధికారులకు సూచనలిస్తూ ముందుకు వెళు తుంటే చిట్వేలి మండలంలో

మిగతా 2లో

# వైకాపా ప్రజా ప్రతినిధులు తక్షణమే రాజీనామా చేయాలి

* జిల్లా కేంద్రం కోసం బంద్ కి ప్రజల సంపూర? మద్దతు
* వైసీపీ చేసిన మోసం పై ప్రజాభిప్రాయం స్పష్టం అయ్యింది,,
* జిల్లా కేంద్రం రెఫరెండంతో ఉప ఎన్నికలకు వెళ్దాం ..
* తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



## జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు : జిల్లా కలెక్టర్

**రాయచోటి,మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన జిల్లా స్థాయి క్రిస్మస్ హైటి కార్యక్రమం ప్రజలందరిలో సంతోషం, ఉత్సాహాన్ని కలిగించిందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో ఘనంగా క్రిస్మస్ హైటి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ దైనందిక జీవితంలో మానసిక ఒత్తిడికి కూడిన పని వాతావరణంలో ఇలాంటి హైటి కార్యక్రమాలు ఉద్యోగులు, అధికారులకు ప్రజలకు మానసికంగా మంచి ఉత్సాహాన్ని, ఆనందాన్ని కలిగిస్తాయని, మత భేదాలు లేకుండా అందరికీ ఉత్సాహం, సూర్తేని అందించే పండుగగా క్రిస్మస్ అని పేర్కొన్నారు. ఈ మంచి పండుగ రోజున అందరూ కలిసి హైటి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ క్యాండిల్ వెలిగించి, కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులందరికీ రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఇరాయితుల్లా, పాస్టర్లు, క్రిస్టియన్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## టమోటా మార్కెట్ అభివృద్ధికి సహకరిస్తాం

### -మార్కెట్ యార్డ్ కమిషనర్ విజయ్ సునీత



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు వ్యవసాయ మార్కెట్, కురబలకోట మండలంలోని అంగళ్లు టమోటా మార్కెట్, మదనపల్లి టమోటా మార్కెట్, పీలేరు నియోజకవర్గంలోని టమోటా మార్కెట్, గుర్రంకొండ లోని టమోటా మార్కెట్లను వ్యవసాయ గిడ్డంగుల మార్కెట్ కమిటీ కమిషనర్ విజయ్ సునీత సందర్శించారు. ములకలచెరువు మార్కెట్ యార్డు అభివృద్ధి కొరకు అన్ని విధాల సహకారం కమిషనర్ అందిస్తానని వ్యవసాయ గిడ్డంగుల మార్కెట్ కమిటీ కమిషనర్ విజయ్ సునీత తెలిపారు. ములకలచెరువు మార్కెట్ లోని మార్కెట్ యార్డు, టమోటా కమిషన్ మండిలను పరిశీలించారు. అనంతరం మాట్లాడిన కమిషనర్ ములకలచెరువు మార్కెట్ కు అత్యధికంగా టమోటాలు దిగుమతి అవుతూ మదనపల్లి మార్కెట్కు ధీటుగా ములకలచెరువు టమోటా మార్కెట్ అభివృద్ధి చెందిందన్నారు. ములకలచెరువు మార్కెట్ కు టమోటాలు దిగుమతి చేసే రైతుల కోసం సౌకర్యాలైన తాగునీరు, మరుగుదొడ్లు, సిసి రోడ్లు, విశ్రాంతి భవనాలు మార్కెట్ యార్డు చుట్టూ నిఘా కెమెరాలు ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపితే వెంటనే వాటికి అనుమతులు జారీచేసి నిధులు కేటాయిస్తానని ములకలచెరువు మార్కెట్ యార్డ్ సెక్రటరీకి తెలియజేశారు. కమిషనర్ వెంట ఆర్జెడి రామానుజులు, మార్కెట్ యార్డ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు, డిడిఈ సుబ్బారెడ్డి, డిఈ మేఘన, డిడి లావణ్య, అంగళ్లు మార్కెట్ యార్డ్ సెక్రటరీ, ములకలచెరువు మార్కెట్ యార్డ్ సెక్రటరీ నవీన్ కుమార్ రెడ్డి, టమోటా మండి యజమానులు గోవిందు నాయుడు, బాబు నాయుడు, సుధాకర్, మార్కెట్ యార్డ్ సిబ్బంది రాజు, రహీంమ్,సునీల్, రెడ్డిబాషా, తదితరులు పాల్గొన్నారు.

## ముక్త కంఠంతో రాజంపేట జిల్లా కోసం మేము సైతం అంట్టున్న రైల్వే కోడూరు జర్నలిస్టులు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంతో సహా రాజంపేట జిల్లా కేంద్రంగా ప్రకటిస్తానని ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ మన రైల్వే కోడూరుకు వచ్చినప్పుడు రాజంపేట జిల్లా చేస్తారని హామీ ఇవ్వడం తో నియోజకవర్గ ప్రజలందరూ ఎంతో సంతోషంలో మునిగి తేలారు. కూటమి ప్రభుత్వాన్ని అంగీకరించి రైల్వేకోడూరులో మొట్టమొదటిసారిగా జనసేన పార్టీ అభ్యర్థి అరవ శ్రీధర్ కి టికెట్టు కేటాయించడంతో చాలా సంతోషముగా భావించి పార్టీ ఆదేశాల మేరకు అందరము కలిసి అరవ శ్రీధర్ని గెలిపించి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్కి బహుమతిగా ఇచ్చాం అని అన్నారు. కనీసము పవన్ కళ్యాణ్ మేము ఎన్నికల సమయంలో పడిన కష్టాలు బాధలను గుర్తించి మా బిడ్డల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని రైల్వే కోడూరుకు న్యాయం చేయాలని మా కోడూరుకు తిరుపతి జిల్లాలో కలపాలని మనసూర్తిగా వేడుకుంటున్నారు. రాజంపేటను దృష్టిలో పెట్టుకొని రైల్వే కోడూరుకు అన్యాయం చేయడం ఆ యొక్క బాధను రైల్వే కోడూరు ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని మా కష్టాలు బాధలు కేవలం నిరసనలతో మీ దృష్టికి తీసుకొస్తున్నాము ఇది గ్రహించాలని కోరుతున్నాము. గత పది దినాలుగా ముక్తకంఠంతో కళాశాల, హైస్కూల్ ఉపాధ్యాయులు , ప్రిన్సిపాల్స్ సహా విద్యార్థులు ఎక్కడా లేని విధంగా ర్యాలీలో పాల్గొని వారి ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. నిరాహార దీక్షలో పాల్గొని జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న దీక్షకు మద్దతుగా నిలిచారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం జిల్లా కేంద్రంగా ప్రకటించి మాట నిలబెట్టుకోవాలని వారిని కోరారు. బుధవారం జర్నలిస్టులు మేము సైతం అంటూ రిలే నిరాహారదీక్షలో పాల్గొని నినాదాలతో హోరెత్తించారు.

## పెద్ద సారు రాక,, చిన్న సార్ల కేక

**(మొదటి పేజీ తరువాయి)**వాటన్నిటికీ విరుద్ధంగా ఆ ఇద్దరు అధికారులు ఆడిందే ఆట పాడిందే పాటగా విద్యుత్ కాంట్రాక్టర్లను చేతిలో పెట్టుకుని ఆడిస్తున్నారు. వినియోగదారుడు ఏదైనా అవసరం ఉండి పోతే మా పని మీరు చేస్తే మీ పని మేము చేసేస్తాం అంటూ అదే శాఖలో కొందరు చిన్న స్థాయిలో విధులు నిర్వహిస్తున్న వారిని అడ్డం పెట్టుకుని ఈ ఇద్దరు చిన్న సార్లు చేస్తున్న వ్యవహారాలు వినియోగదారులకు తలనొప్పిగా మారాయి. వారు చెప్పింది చెల్లిస్తే అన్ని పనులు జరుగుతాయి. లేకపోతే పెద్ద సార్ కు చెప్పి మీరు తెచ్చుకుంటే మేము చేసి పెడతామని మాట దాటవేసి వినియోగదారులను రైతులను ఇబ్బంది పెడుతున్నారు. బాక్రాపురం కొత్తపల్లి వద్ద ఉన్న సబ్ స్టేషన్ లో అప్పటి పెద్ద సార్ వస్తున్నారనే సమాచారం వినపడగానే హడావిడిగా అప్పటిలో రాత్రికి రాత్రి సున్నం కొట్టిన ఈ అధికారి చరిత్ర అంతా ఇంతా కాదు. ఇప్పటికీ ఎర్త్ కనెక్షన్ల వద్ద నీరు అందించాల్సిన అవసరం సబ్ స్టేషన్కు ఎంతగానో అవసరం. కానీ ప్రస్తుతానికి చిట్వేలి మండలంలో ఏసబ్స్టేషన్లోనైనా నీరు అందించిన దాఖలాలు కనపడటం లేదు. మరమ్మత్తుల పేరుతో రెండవ శనివారం, విద్యుత్ కు అంతరాయం నాలుగోవ శనివారం, విద్యుత్ అంతరాయం అంటూ మరమ్మత్తులు చేస్తున్నామంటారు. వారు చేసింది ఎక్కడే కానీ కనపడదు. వారు ఏం చేస్తున్నారు. వారి పనితీరు, వారి చేతివాటం బయట పెట్టాల్సినరోజు దగ్గర్లోనే ఉందని కొందరు విద్యుత్ వినియోగదారులు అంటున్నారు. ఇక్కడచేసే ఆ ఇద్దరి అధికారుల పనితీరు అంతా పెద్దసారుకు తెలిసి చేస్తున్నామన్నట్లు ఇక్కడ ఇద్దరు అధికారులు వ్యవహరిస్తారు. కొంతవరకు వీరి భాగవతం ప్రధాన రహదారుల వద్ద వారు తీసుకున్న సుంకాల భాగవతం త్వరలోనే బయటపడుతుందని కొందరు బాధితులు అంటున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా పెద్ద సారు. వీరిపై ఎలాంటి ఒత్తిడి తీసుకువచ్చి వినియోగదారులకు ఆ శాఖకు సంబంధించిన సమస్యలు పరిష్కరిస్తారని చిట్వేలి మండల వినియోగదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## వైకాపా ప్రజా ప్రతినిధులు తక్షణమే రాజీనామా చేయాలి

**రాజంపేట,మేజర్ న్యూస్:** రాజకీయ లబ్ధి కోసం పదవులు పట్టుకుని ఊగులాడుతూ,గత వైకాపా ప్రభుత్వం చేసిన తప్పులను తిరిగి చేయాలని చూస్తే ప్రజల తీర్పు గత ఎన్నికల్లో చూసినట్లే భవిష్యత్తులో కూడా చూడవలసి వస్తుందని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు వైసిపి నాయకులను హెచ్చరించారు. మంగళవారం జిల్లా కేంద్రం కోసం రాజంపేట లో జరిగిన బంద్ లో స్వచ్ఛంధంగా ప్రజలు,వ్యాపారులు,అన్ని వర్గాలు పాల్గొనడం చూస్తుంటే వైసీపీ రాజంపేట కు చేసిన మోసం స్పష్టంగా బయటపడిందని ఆయన తెలియజేశారు. బుధవారం నాడు స్థానిక పార్టీ కార్యాలయం నందు చమర్తి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా చమర్తి మాట్లాడుతూ స్వార్థ రాజకీయాలతో రాజంపేట జిల్లా కేంద్రం కాకుండా గత వైసీపీ నాయకులు అడ్డుకున్నారని,ఇప్పుడు తిరిగి జిల్లా కేంద్రం కోసం పోరాడుతున్నట్లు నాటకాలు చేస్తున్నారని,ఆయన విమర్శించారు. అదేవిధంగా వైకాపా నాయకులు ఎన్ని నాటకాలు చేసినా ప్రజలు నమ్మరని,దమ్ము ధైర్యం ఉంటే రాజంపేట ఎమ్మెల్యే,ఎంపీలు ప్రజా ప్రతినిధులు రాజీనామా చేసి జిల్లా కేంద్రం రెపరండం పేరుతో పోటీ చేయాలన్నారు. ఎమ్మెల్యే గా గెలిచి అసెంబ్లీ కి వెళ్లి ఏనాడైనా రాజంపేట గురించి మాట్లాడిన చరిత్ర ఆకేపాటి కి లేదని,తిరిగి రాజంపేట కు అన్యాయం చేసిన జగన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు జిల్లా కేంద్రం కోసం ఉద ృతంగా నిరసనలు జరుగుతున్న సమయంలో రాజంపేట లో ఘనంగా నిర్వహించడం చూస్తుంటే వైసీపీ నాయకుల వైఖరి ఎంతో అర్థం అవుతుందని ఆయన అన్నారు. రాజంపేట జిల్లా కేంద్రం అంశం ప్రభుత్వ ద ృష్టి కి వచ్చేలా వైసీపీ నాయకులు రాజీనామాలుచేసి ముందుకు రావాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వైకాపా హయాంలో జరిగిన తప్పులు ఒప్పుకునీ,జగన్ రాజంపేట కు అన్యాయం చేశారని ఒప్పుకొని ముందుకు కాస్తే కలిసికట్టుగా పోరాడైన రాజంపేట ప్రాంత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి చేయొచ్చున్నారు.

రాజకీయ అంశాలను లోపల పెట్టుకుని,ప్రభుత్వాన్ని విమర్శిస్తూ రాజంపేటకు మద్దతు పలుకుతున్నట్లు నాటకాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. వైకాపాలో పదవులు అంటిపెట్టుకొని పోరాడుతున్నామని చెప్పడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సి సుధాకర్,రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,ఏఎంసీ చైర్మన్ గన్నేసుబ్బ నరసయ్య నాయుడు,పట్టణ ప్రధాన కార్యదర్శి అడపాల శ్రీనివాసులు, సొసైటీ డైరెక్టర్ పరుశురాం నాయుడు, నల్లపనేని సురేంద్రబాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## "లోకల్"లో సై'కిల్' టార్గెట్

**(మొదటి పేజీ తరువాయి)**వ్యక్తం చేస్తున్నారు. గ్రూపుల గోల తో నిత్యం వర్గాలతో ఒకరిపై ఒకరు ఎత్తుకు పైఎత్తులు వేసుకుంటూ అధికార పార్టీలో తమ దర్పం చూపించుకునేందుకు తాపత్రయపడుతున్నారు గాని కార్యకర్తల బాగోగులు చూస్తూ, భవిష్యత్తులో రాబోయే ఎన్నికలకు కోసం క్యాడర్ను సమయత్తం చేసే ఆలోచనలో కూటమి నాయకులు లేరని, ఇలాగే నిర్లక్ష్యం చేస్తే రాజంపేట పార్లమెంట్ పరిధిలో వైసిపి బలంతో పోలిస్తే స్థానిక ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి బలం సరిపోదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## సిద్దవటం మండలాన్ని చీకట్లో నెట్టవద్దు

### -క్యాండిల్ ర్యాలీతో నిరసన తెలిపిన జేఏసీ నాయకులు

**సిద్దవటం మేజర్ న్యూస్:** రాయచోటి కేంద్రంగా విలీనం చేసి సిద్దవటం మండలాన్ని చీకట్లో నెట్టవద్దని సిద్దవటంలో బుధవారం రాత్రి క్యాండిల్ ర్యాలీ నిర్వహించి జేఏసీ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్ధవటం మండల ప్రజల ఆకాంక్ష మేరకు జేఏసీ ఆధ్వర్యంలో గత 14 రోజుల నుంచి రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నామన్నారు. 1807 నుండి 1812 వరకు జిల్లా కేంద్రంగా సిద్ధవటం ఉండేదని తరచూ పెన్నానది ఉధృతంగా పొంగి ప్రవహిస్తుండడం, బయటి ప్రపంచంతో సంబంధాలు తగ్గిపోతూ ఉండడంతో జిల్లా కేంద్రాన్ని కడపకు మార్చడం జరిగిందన్నారు. నాటి జిల్లా కేంద్రమైన సిద్దవటం ఒక చరిత్ర కలిగిందన్నారు. బడుగు బలహీన వర్గాలు, సన్న, చిన్న కారు రైతులు ఉన్నటువంటి అతి పేదరికమైన సిద్ధవటం మండలాన్ని 2009 లో రాజంపేట నియోజకవర్గ పరిధిలో ఉన్నప్పటికీ కడప నగరానికి అత్యంత సమీపంలో ఉన్నందువలన కడప రెవిన్యూ డివిజన్ లో ఉండేదన్నారు. ప్రజలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రైతులు ప్రయోజనాలు ద ృష్టిలో పెట్టుకొని ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ఎన్ని సంస్కరణలు చేసిన మండలాన్ని కడప జిల్లాలో కొనసాగిస్తూ వచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జిల్లాల పునర్వి భజనలో భాగంగా ప్రజాభిప్రాయం తీసుకోకుండా నిర?యం తీసుకున్న నేపథ్యంలో సిద్ధవటం మండలాన్ని అన్నమయ్య జిల్లా రాయచోటిలో విలీనం చేస్తున్నట్లు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం చాలా బాధాకరమన్నారు. ఇదే అమలు జరిగితే ప్రజలు భవిష్యత్ తరాలకు అన్యాయం జరుగుతుందన్నారు. సిద్ధవటం నుండి కడప కూత వేటు దూరంలో ఉందని ప్రభుత్వం స్పందించి సిద్ధవటం మండలాన్ని కడపలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నేతలు, బండారు రాజగోపాలయ్య, పాలెం నారాయణ, పోలు వెంకటసుబ్బయ్య, బాలు గారి వెంకటసుబ్బయ్య, అయ్యవారు నాయుడు, కొట్టే రాజేష్, స్థానిక మహిళలు, యువకులు తదితరులు తెలిపారు.





## టిడిపిలో అందరివాడు పఠాన్ ఖాదర్ ఖాన్

### - పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా ఆయన ఎంపిక హర్షణీయం

### - రాటకొండ బాబురెడ్డి,రాటకొండ గురుప్రసాద్ ఘనసన్మానం





**మదనపల్లె,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీలో పఠాన్ ఖాదర్ ఖాన్ అందరివాడిగా గుర్తింపు తెచ్చుకున్నాడని ఆయన రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా ఎంపిక కావడం హర్షణీయమని టిడిపి సీనియర్ నాయకుడు రాటకొండ బాబురెడ్డి,జ్ఞానాంభిక విద్యాసంస్థల అధినేత డాక్టర్ రాటకొండ గురుప్రసాద్ ప్రశంసించారు.పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన పఠాన్ ఖాదర్ ఖాన్ బుధవారం వారిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందరరేగా పఠాన్ ఖాదర్ ఖాన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శిగా నియమించడం ఆనందంగా ఉందన్నారు.అదేవిధంగా పార్టీ ప్రముఖులను కలిసి వారి ఆశీర్వాదాలు తీసుకోవడం తనకు ఆనవాయితీ అన్నారు.పార్టీ బలోపేతానికి రాటకొండ బాబు రెడ్డి,గురు ప్రసాద్ ఇతరుల ప్రముఖుల సహకారం కోరడం జరిగిందన్నారు.తన రాజకీయ అభ్యున్నతికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.రాజంపేట పార్లమెంటు పరిధిలో పార్టీని బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి యువనాయకులు రాటకొండ విషు?వర్ధన్ రెడ్డి,బిజెపి నాయకులు అజ్మతుల్లా ఖాన్,టిడిపి నాయి బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ బోర్ల విద్యుత్ కేబుల్ వైర్ల చోరీ...



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలం గుండ్లపల్లి పంచాయతీలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు రైతుల వ్యవసాయ బోర్ల కేబుల్ వైర్ల తోబాటు పంచాయతీ తాగునీటి బోర్ల కేబుల్ వైర్లు సైతం చోరీ చేశారు. గోపి దీన్నె పంచాయతీలోని కే.బితాండ నుండి గుండ్లపల్లి పంచాయతీ తోబాటు ములకలచెరువు మండలం దేవలచెరువు ప్రాంతంలో సైతం పలుచోట్ల ఈ దుండగులు కేబుల్ వైర్లు చోరీకి పాల్పడ్డారు. ఈ కేబుల వైర్ల చోరీ విషయమై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేబుల్ వైర్ల చోరీ పై గుండ్లపల్లి సర్పంచ్ మౌలాలి తంబళ్లపల్లె పోలీస్ స్టేషన్ తో పాటు మండల పరిషత్ అధికారులకు సైతం ఫిర్యాదు చేశారు.

## ఉద్యోగ ప్రదర్శనపై విద్యార్థులకు అవగాహన సదస్సు



బి.కొత్తకోట, మేజర్ న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు బుధవారం కెరియర్ ఎక్స్ పో అనగా ఉద్యోగ ప్రదర్శన కెరియర్ పెయిరుపై విద్యార్థులకు మండల స్థాయిలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో విద్యార్థులకు డాక్టర్,ఐఏఎస్,ఇంజనీర్,ఆదర్శ రైతు,పోలీస్ పైలెట్,వంట మనిషి వాటిపై ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బి.కొత్తకోట ఆదర్శ పాఠశాల నుండి నలుగురు బాలికలను మండల స్థాయిలో ఎంపికయ్యారు. పి.హరిణి, జి.కార్తిక, పి.స్వాతి, టి.సాయి సింధు వీరు 27వ తేదీ జరిగే జిల్లాస్థాయి పోటీలలో పాల్గొంటారు.జిల్లా స్థాయికి ఎంపికయినటువంటి విద్యార్థులను ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ లిషానందిని అభినందించారు.ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## అదుపుతప్పి టమాటా బొలెరో వాహనం బోల్తా..



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో జాతీయ రహదారిపై బుధవారం సాయంత్రం అదుపుతప్పి టమాటా లోడుతో వెళ్తున్న బొలెరో బోల్తా పడింది. సత్యసాయి జిల్లా నల్లమడ నుండి ములకలచెరువుకు టమాటా లోడుతో వెళ్తున్న బొలెరో వెనకటైరు ఒక్కసారిగా ఊడిపోవడంతో బోల్తాపడింది. వాహనములో చిక్కుకున్న డ్రైవర్‌ను స్థానికులు బయటకు తీశారు. స్వల్పగాయాలతో డ్రైవర్ ప్రమాదం నుంచి బయటపడ్డాడు. అయితే ఆ లారీలో రూ.1లక్షల విలువైన టమాటాలు ఉన్నాయని డ్రైవర్ తెలిపాడు. టమాటా వాహనం బోల్తాపడిన విషయం తెలుసుకున్న మండి నిర్వాహకులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. కింద పడిపోయిన కాయలను మరొక వాహనంలోకి చేర్పించి మార్కెట్ కు తరలించారు.





## ఎంపీకి ఘనస్వాగతం పలికిన నిస్సార్ అహ్మద్, వైసీపీ నాయకులు

### - అందరినీ ఆప్యాయంగా పలకరించిన మిథున్ రెడ్డి

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం, బి.కొత్తకోట పర్యటనకు వెళ్తున్న రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి మదనపల్లె బైపాస్ రోడ్డు తట్టివారిపల్లె సర్కిల్ వద్ద సమన్వయకర్త నిస్సార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,మాజీ ఎమ్మెల్సి నరేష్ కుమార్ రెడ్డి,మునిసిపల్ చైర్ పర్సన్ మనూజా రెడ్డి,హర్షవర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ శరత్ రెడ్డి,బాబ్ జాన్,మిలటరీ మల్లికార్జున రెడ్డి,ఆర్టీఐ నూర్ తదితరులు పుష్పగుచ్చం అందజేసి ఘనస్వాగతం పలికారు.ఇందులో భాగంగా ఎంపీ నాయకులను ఆప్యాయంగా పలకరించారు.కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని,వైసీపీ కార్యక్రమాలను వేగవంతం చేయాలన్నారు.నిస్సార్ అహ్మద్ సారథ్యంలో నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని నాయకులకు సూచించారు.

## ఘనంగా వ్యవసాయ కళాశాలలో జాతీయ రైతుల దినోత్సవం







**రాజంపేట,మేజర్ న్యూస్:** రైతుల సంక్షేమానికి తన జీవితాన్ని అంకితం చేసిన భారతదేశ 5వ ప్రధాన మంత్రి చౌదరి చరణ్ సింగ్ జయంతిని పురస్కరించుకుని, జాతీయ రైతుల దినోత్సవాన్ని 2025 డిసెంబర్ 24న రాజంపేటలోని అన్నమాచార్య విశ్వవిద్యాలయం వ్యవసాయ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి డా. ఈ. సాయిబాబా రెడ్డి, అన్నమాచార్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఉపాధ్యక్షులు సి. యల్లా రెడ్డి, వ్యవసాయ కళాశాల డీన్ డా. డి.లోకనాథ రెడ్డి,తాళ్ళపాక గ్రామ పంచాయతీ వ్యవసాయ సహాయకురాలు శ్రీమతి ప్రియాంక హాజరయ్యారు. పరిసర గ్రామాల రైతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దీప ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో వ్యవసాయ ప్రాధాన్యత, ఆధునిక యాంత్రీకరణ, సేంద్రియ సాగు, రైతుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందరరేగా ప్రగతిశీల రైతులు తమ అనుభవాలను పంచుకొని, సవాళ్లను ఎదుర్కొంటూ ఎలా విజయవంతమైన వ్యవసాయం సాధ్యమవుతుందో వివరించారు. విశ్వవిద్యాలయ ప్రతినిధులు రైతులను సత్కరించి వారి సేవలను ప్రశంసించారు. నేటి పరిస్థితుల్లో వ్యవసాయం కేవలం ఆహార ఉత్పత్తికే కాకుండా ఆర్థిక భద్రత, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణ ఉపాధి సృష్టిలో కీలక పాత్ర పోషిస్తోందని వక్తలు పేర్కొన్నారు. రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల నేల సారత తగ్గుతున్న నేపథ్యంలో, సేంద్రియ వ్యవసాయం కాలానుగుణ అవసరంగా మారిందని, రైతులు ప్రకృతి అనుకూల పద్ధతులవైపు దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా రైతులు వ్యవసాయ కళాశాలలోని వివిధ విభాగాలను సందర్శించి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రదర్శించిన సేంద్రియ వ్యవసాయ విధానాలను ఆసక్తిగా పరిశీలించారు. ద్రావ అమృతం అనే ద్రవ సేంద్రియ ఎరువు నేలలో సూక్ష్మజీవుల క్రియాశీలతను పెంచి పంట ఎదుగుదలకు సహకరిస్తుందని వివరించారు. ఘన అమృతం మట్టిలో సేంద్రీయ పదార్థాన్ని పెంచి దీరెకాలిక సారతను అందిస్తుందని తెలియజేశారు. పంచగవ్యాన్ని పంటలపై పిచికారీ చేయడం ద్వారా మొక్కల రోగనిరోధక శక్తి పెరిగి దిగుబడి మెరుగవుతుందని వివరించారు. అలాగే విత్తన శుద్ధికి ఉపయోగించే బీజామృతం వలన విత్తన మొలక శాతం పెరిగి ఆరోగ్యకరమైన మొక్కలు లభిస్తాయని విద్యార్థులు ప్రదర్శనల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులు-విద్యార్థులు-సంస్థ మధ్య అనుబంధం మరింత బలపడిందని నిర్వాహకులు తెలిపారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం విజయవంతం

**పీలేరు మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ పీలేరు ఆధ్వర్యంలో లయన్స్ భవన్ ఆవరణలో బ్లడ్ బ్యాంక్ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరంలో క్లబ్ అధ్యక్షులు నాగబాలాజీ, సభ్యులు వెంకట సురేష్, శ్రీనివాసుల రెడ్డి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు, చైతన్యా కాలేజ్ విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందరరేగా డాక్టర్ ప్రవీన్ మాట్లాడుతూ యువత ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.ఈ రక్తదాన శిబిరం ద్వారా మొత్తం 48 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో, కార్యదర్శి విజయ్ భాస్కర్ రెడ్డి, మహేష్, శశిధర్ రెడ్డి, పురం బుజ్జి తదితరులు పాల్గొన్నారు.






## శాంతి ప్రేమ కరుణాల ప్రతీకే క్రిస్మస్

### - డైరెక్టర్ వై ఆదినారాయణ రెడ్డి

**కలికిరి మేజర్ న్యూస్ :** కలికిరి ఆదిస్ ఇండియన్ పబ్లిక్ స్కూల్లో బుధవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా డైరెక్టర్ ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని జరిపే ఈ పండుగలో క్రిస్మస్ ట్రీ, శాంతా క్లాస్ మరియు నక్షత్రం యొక్క విశేషాలను వివరించారు. ఆరవ తరగతి ప్రేషిత ఈ పండుగను గురించి క్రీస్తు జననం దగ్గర నుంచి మరణం వరకు అన్ని జీవిత విశేషాలను వివరించారు. ప్రతి కుటుంబం ఐక్యత ఆనందం శ్రేయస్సుతో జీవించాలని కరస్పాండెంట్ సుజాత తెలిపారు. శాంటా క్లాస్ వేషధారణతో ఒకటవ తరగతి అయాన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థినీ విద్యార్థులు క్రిస్మస్ గేయాలు న ృత్యాలు అందరిని అలరించాయి. పిల్లల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షాహిన, శాంభవి, అర్షియా, మాధవి, అష్రఫ్ మరియు కేవీ రెడ్డిలు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు



**పెద్దతిప్పసముద్రం. మేజర్ న్యూస్:** జిల్లా స్థాయి వ్యాస రచన పోటీల్లో మండల కేంద్రం పిటియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థి వి శిరీష ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నట్లు ప్రధానోపాధ్యాయులు టి వేమ నారాయణ పేర్కొన్నారు. ?జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఘనంగా బహుమతి ప్రదానం చేశారు. విజేతగా నిలిచిన శిరీష్ కి తూనికలు, కొలతల శాఖ జిల్లా ఉన్నతాధికారులు రూ 3000/- రూపాయల నగదు పురస్కారాన్ని, ప్రశంసా పత్రం, మెడల్ మరియు మెమెంటోను అందజేసి ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్) మరియు జిల్లా విద్యాశాఖాధికారి (డిఇఓ) ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థిని ప్రశంసించారు. తమ పాఠశాల విద్యార్థులు వరుసగా జిల్లా స్థాయి వేదికలపై రాణిస్తూ పాఠశాల పేరును నిలబెడుతుండటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రధానోపాధ్యాయులు. పాఠశాల ఉపాధ్యాయ బ ృందం, విద్యార్థులు మరియు గ్రామస్తులు శిరీషకి అభినందనలు తెలిపారు.

## తపస్య పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు




**కలికిరి మేజర్ న్యూస్ :** కలికిరి మండలం కే రెడ్డి వారి పల్లి నందు గల తపస్య పాఠశాలలో బుధవారం కరస్పాండెంట్ ఎం రామాంజులు నాయుడు మరియు క్యాంపస్ ఇంచార్జ్ ఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో ముందస్తుగా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొట్టమొదటగా ఏసుప్రభువు ప్రార్థనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మ దినం సందర్భంగా ఈ క్రిస్మస్ పండుగని జరుపుకుంటారని పండుగ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. పాఠశాల ఆవరణంలో క్రిస్మస్ ట్రీని ఏర్పాటు చేసి అందంగా అలంకరించారు. పిల్లలందరూ ముద్దు ముద్దుగా ఏంజెల్స్, శాంటా క్లాస్, వేషధారణలోఅలరించారు. తదనంతరం పాఠశాలలోని విద్యార్థులందరూ కుల మతాలకతీతంగా సాంస్క ృతిక కార్యక్రమాలతో క్రీస్తు గొప్పతనాన్ని, ప్రాముఖ్యతను ఆటపాటలతో కనువిందు చేశారు. క్రీస్తు జననం గురించి తగిన పాత్రలతో నాటికను ప్రదర్శించడం జరిగింది. పాఠశాలలోని క్రిస్టియన్ ఉపాధ్యాయులు తమ పర్వదినాన్ని ప్రత్యేక ప్రార్థనలతో వివరించారు. విద్యార్థినీ విద్యార్థుల క్రిస్మస్ గేయాలు న ృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. చివరగా ఉపాధ్యాయులకు, పిల్లలకు బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాధవి ప్రేమలత మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులందరూ పాల్గొన్నారు.

# అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి పెట్టిన గ్రామసభను తిరిగి మళ్ళీ నిర్వహించాలి



**పెనగలూరు, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం పెనగలూరు పంచాయతీ చెందిన నాగినేని మురళీక ృష? ( కోలా ) అను వ్యక్తి 29/07/2025 తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు అలాగే డిప్యూటీ సీఎం పంచాయతీరాజ్ కార్యదర్శి కి పెనగలూరు పంచాయతీని విభజించి కొత్త పంచాయతీ ఏర్పాటు చేయాలని మనవి చేసుకున్నాడు అని రాష్ట్ర ప్రభుత్వం కమిషనర్ ద్వారా అర్జీ ని జిల్లా స్థాయి మరియు మండల స్థాయి అధికారులకు పంపారు అని అప్పటివరకు రాష్ట్రంలో అమల్లో ఉన్న పంచాయతీ విభజన నిషేధాన్ని ఎత్తివేస్తూ 15/12/2025 తేదీన రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా విభజన పంచాయతీ లకు జీవో జారీ చేస్తూ 22/12/2025 వరకు గడువు ఇచ్చింది అని కానీ అధికారులు నిర్లక్ష్యం వహించి గడువు ముగిసిన తర్వాత 23/12/2025 తేదీ రాత్రి 9 గంటల ఐదు నిమిషాలకు అర్జీదారుడు అయిన తనకు వాట్సాప్ ద్వారా తెలియజేసి, 24/12/2025 గ్రామ సభకు హాజరవ్వాల్సిందిగా తెలియపరిచారు, ఇది నిబంధనలకు విరుద్ధంగా జరుగుతుందని ఒక రాజకీయ నాయకుడు ముందస్తు సమాచారం ఇవ్వడంతో అతను గ్రామంలో తన అనుచరులతో పక్కాగా జన సమీకరణకు ఏర్పాటు చేసుకొని వారికి మద్యం డబ్బు పంపిణీ చేసి వాహనాల ద్వారా మనుషులు చేరవేశాడు అని ప్రభుత్వం మారినా అధికారుల తీరు మారలేదని అర్జీదారుడు ఆగ్రహించాడు, తిరిగి అతను తన గ్రామస్తులతో కలిసి ఎంపీడీవో మరియు ఈవోపీఆర్డి లకు అర్జీ రూపంలో తన అభ్యంతరాలు తెలియజేశారని అధికారులు ఈ విధంగా వ్యవహరించడం పద్ధతికాదు అని పెనగలూరు పంచాయతీమొత్తం గ్రామాలకు దండోరా వేపించి పత్రికా ప్రకటన చేసి కనీసం రెండు రోజుల వ్యవధి టైంఇచ్చి తిరిగి గ్రామసభ నిర్వహించవలసిందిగా అభ్యర్థించాడు, లేనిచో ప్రభుత్వాధికారులను పార్టీచేస్తూ ఉన్నత న్యాయస్థానం హైకోర్టు ఆశ్రయిస్తానని పత్రికా ముఖంగా తెలియజేశారు.





## క్రిస్మస్‌కి ముస్తాబైన చర్చిలు

**పీలేరు మేజర్ న్యూస్:** నేడు ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ పండుగ ఈ పండుగ ప్రతి సంవత్సరం డిసెంబర్ నెల 25వ తేదీ మాత్రమే వస్తున్నది. పీలేరులో బ్రిటిష్ కాలంలో చిత్తూర్ రోడ్డు లోని సుమారు పది ఎకరాల విస్తీర?ంలో మొట్ట మొదట 100 సంవత్సరాలకు మునుపు పట్టణ పరిధిలోని పేద బడుగు బలహీనవర్గాలను ఆదుకొనుటకు క్రైస్తవ దొరలు పీలేరు కు వచ్చి ఆదుకున్నారు. ఇదే క్రమంలో హిందువులను క్రైస్తవులుగా మత మార్పిడి చేసుకున్నారు. వంద సంవత్సరాలకు మునుపే పట్టణంలోని గాంధీ రోడ్డులో సెయింట్ పాల్ లూథరన్ చర్చిని నిర్మించారు. తరువాత 16 వ తేది 4 నెల 1967 లో నూతన చర్చి నిర్మాణాన్ని సాగించారు. మత బోధకులు కూడా ఇక్కడే ఉంటూ పీలేరు నియోజకవర్గ మొత్తం తిరిగి క్రిస్టియన్స్ మతాన్ని ప్రచారం చేశారు. పీలేరు నియోజకవర్గంలో సుమారు 50 చర్చిలు ఉన్నాయి . రాను రాను చర్చిలు సంఖ్య పెరుగుతూ వచ్చింది. వంద సంవత్సరాలకు మునుపే పీలేరులో రైల్వే స్టేషన్ ఉన్నందున వ్యాగన్లలో గోధుమలు, బియ్యపు నూకలు, పాలపొడి, కోడిగుడ్ల పౌడర్, ఈ ఆహార పదార్థాలను తెప్పించి ప్రతి ఆదివారం ప్రార్థన తర్వాత వారికి భోజనాలను పెట్టి తెచ్చినటువంటి నిత్యవసర సరుకులు పంపిణీ చేసేవారు. ఈ నియోజకవర్గంలో గత మూడు రోజులుగా చర్చిలకు సున్నం వేసి విద్యుత్ దీపాలను దేదీప్యమానంగా అలంకరించారు. రేపు ఉదయం క్రైస్తవ సోదరులందరూ చర్చికి వచ్చి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొనాలని పాస్టర్ ఆర్ సి వి ఎం జె సుందర్ రావు కోరారు.



# అన్నీ వనరులు ఉన్న రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలి

### -శరత్ కుమార్ రాజు



**రాజంపేట, మేజర్ న్యూస్:** అన్నీ వనరులు ఉన్న రాజంపేట జిల్లా కేంద్రం చేయాలనీ రాజంపేట లాయర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు శరత్ కుమార్ రాజు అన్నారు. అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణంలో బుధవారం లాయర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజంపేట జిల్లా సాధన కోసం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాజంపేటకు అన్యాయం జరిగిందని టిడిపి అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యు నేత నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు చొరవ తీసుకుని రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని కోరారు. భవిష్యత్తును ద ృష్టిలో పెట్టుకొని ఒక ముందు చూపుతో ఒక విజనరీ ఉన్న నేత చంద్రబాబు నాయుడు ఇప్పటికైనా రాజంపేట ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజంపేట, నందలూరు, రైల్వే కోడూరు బార్ అసోసియేషన్ సభ్యులు, ప్రైవేటు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ర్యాలీ రాజంపేట కోర్టు నుంచి సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు కొనసాగింది. పాత బస్టాండ్ లో మనవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరసన కారులు రాజంపేట ముద్దు రాయచోటి వద్దు అంటూ నినాదాలు చేశారు. అలాగే లాయర్ బార్ అసోసియేషన్ సభ్యులు రాజంపేట జిల్లా కేంద్రంగా చేయాలని సబ్ కలెక్టర్ భావనకు వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో శాన్వి స్కూల్ విద్యార్థులు విద్యార్థినులు స్వతంత్రంగా ప్రజలు లాయర్ బార్ అసోసియేషన్ సభ్యులు జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట,మేజర్ న్యూస్:** ప్రజలకు ఆరోగ్య భరోసా కల్పించడమే లక్ష్యం గా కూటమీ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చేయుత అందిస్తుందని రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.స్థానిక పార్టీ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను చమర్తి పంపిణీ చేశారు.నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ మండలాలకు చెందిన 25 మందికి మంజూరైన 15,14,221 లక్షల చెక్కులను అందజేశారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం అని,పేద కుటుంబాలు వైద్యం కోసం దరఖాస్తు చేసుకున్న వెంటనే ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేస్తున్నారని జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సి సుధాకర్,రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,ఏఎంసీ చైర్మన్ గన్నేసుబ్బ నరసయ్య నాయుడు,పట్టణ ప్రధాన కార్యదర్శి అడపాల శ్రీనివాసులు, సొసైటీ డైరెక్టర్ పరుశురాం నాయుడు,నల్లపనేని సురేంద్రబాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు రోడ్డులో కంప చెట్లును తొలగించండి సారూ..!



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలోని కోర్టు రహదారి ముండ్ల చెట్లతో కమ్మేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రహదారిలో కోర్టుతో పాటు బీసీ బాలుర గురుకులం,సచివాలయం, జగనన్న కాలనీ, సాయిబాబా గుడి, ఇట్నేని వారి పల్లి, అక్కమ్మ చెరువుకు ఇదే రహదారి కావడంతో నిత్యం వందలాదిమంది రాకపోకలు సాగిస్తారు. రహదారి కంపచెట్లతోఇరుకుగా ఉండడంతో పలువురు ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి చెట్ల తొలగింపు చేపట్టాల్సి ఉంది.

## ప్రజా అర్జీల సమస్యలు పరిష్కారానికి కృషి..

**పెద్దతిప్పసముద్రం.మేజర్ న్యూస్:** తంబళ్లపల్లి నియోకవర్గంలోని బి.కొత్తకోటలో పర్యటించిన సందరరేగా ఎంపీ మిథున్ రెడ్డి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ను బుధవారం పిటీఎం మండలం వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం బి.కొత్తకోటలోని ఎంపీడీవో కార్యాలయంలో పిటిఎం మండలం నుంచి సమస్యలతో కూడిన అర్జీలను ఎంపీ మిథున్ రెడ్డి ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డిలకు సమర్పించారు. అనంతరం వైఎస్ఆర్సిపి నాయకులతో ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీల రూపంలో సమస్యల కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జి మహమ్మద్ జెడ్పిటిసి ఉంగరాల శివన్న మండల కన్వీనర్ కొట్టి మల్లికార్జున సర్పంచులు బూచ్చి గారి సుబ్బిరెడ్డి.అనసూయ మంజునాథరెడ్డి భాస్కర్ నాయుడు. ఎంపీటీసీ నాగార్జున రెడ్డి.మద్దయ్యా గారి పల్లి హరి ప్రసాద్. కే చంద్ర.వాటర్ షెడ్ చైర్మన్ శ్రీనివాసుల రెడ్డి కో ఆప్షన్ సభ్యులు ఖాదర్ వలీ. మల్లెల వెంకటరెడ్డి చంద్రారెడ్డి..రాజశేఖర్. బాబాజాన్ ఫోటోగ్రాఫర్ సికందర్ తదితరులు పాల్గొన్నారు.



# చిట్వేలి విద్యార్థికి జిల్లాస్థాయి ప్రథమ బహుమతి

### -అభినందించిన ఉపాధ్యాయులు



**చిట్వేలి మేజర్ న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్వేల్ నందు 9వ.తరగతి చదువుతున్న మాచిరాజు లిఖిత సాయి విద్యార్థినికి జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందరరేగా నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల యందు ప్రథమ బహుమతి రావడం జరిగింది. మండల స్థాయిలో జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందరరేగా వ్యాసరచన మరియు వక్త ృత్వపు పోటీలు నిర్వహించడం జరిగింది. అందులో వ్యాసరచన విభాగంలో లిఖిత సాయి జిల్లా స్థాయికి ఎంపికవగా, వక్త ృత్వపు పోటీలో 9వ తరగతి విద్యార్థిని గాయత్రి మరియు ఆరవ తరగతి విద్యార్థిని బేబీ హబ్సా జాన్ లు జిల్లా స్థాయికి ఎంపిక అవడం జరిగింది. వారిలో వ్యాసచడంలో మాచిరాజు లిఖిత సాయి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి 5000 రూపాయలతో పాటు, మెడల్, ప్రశంసా పత్రము అందుకోవడం జరిగింది. అలాగే జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి పొందిన విద్యార్థిని మాచిరాజు లిఖిత సాయి గైడ్ టీచర్ గా పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు టి. సుహాసిని సహాయంతో విజయవాడలో 23,24తేదీలలో జరుగుతున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనడం జరిగింది. ఈ సందరరేగా ప్రధానోపాధ్యాయులు బి దుర్గ రాజు మాట్లాడుతూ, వినియోగదారుల హక్కులను పరిరక్షించడం, తప్పుదోవ పట్టించే ప్రకటనలు, లోపభూయిష్ట ఉత్పత్తుల నుండి రక్షణ కల్పించడం, ఫిర్యాదులకు సత్వర పరిష్కారం అందించడం వినియోగదారుల సంరక్షణ చట్టం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ ఏడాది జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని "డిజిటల్ న్యాయం ద్వారా సమర్థవంతమైన మరియు వేగవంతమైన పరిష్కారం" అనే ఇతివ ృత్తంతో జరుపుకుంటున్నామని చెప్పారు. లిఖిత సాయి రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనినందున ఈరోజు ఆమె తరపున వారి తల్లిగారు జిల్లా ఉన్నతాధికారులు చేతులు మీదుగా బహుమతులు తీసుకోవడం జరిగిందనని , మిగిలిన విద్యార్థులకు ప్రశంసా పత్రము ఇవ్వడం జరిగిందనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. దుర్గరాజు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థిని జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి పొందడమే కాకుండా రాష్ట్రస్థాయి పోటీలకు కూడా ఎంపికవడం పట్ల ప్రధానోపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాఠశాల కమిటీ చైర్మన్ కమిటీ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ లిఖిత సాయి ని అభినందించడం జరిగింది.

# సచివాలయ ప్రారంభోత్సవానికి మోక్షం ఎప్పుడో..!



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలోని సచివాలయం పనులు పూర్తిగా కాక అసంపూర్తిగా ఉంది. సచివాలయ వ్యవస్థ వచ్చిన నాటి నుండి ఎంపీడీవో కార్యాలయం పై రూములో సచివాలయాన్ని కొనసాగిస్తున్నారు. సచివాలయ పనుల కోసం వచ్చే ప్రజలు రెండో అంతస్థులోని కార్యాలయానికి వెళ్లడానికి పడరాని పాట్లు పడుతున్నారు. సచివాలయ కాంట్రాక్టర్ తనకు బిల్లులు రావాల్సి ఉందని బిల్లులు చెల్లిస్తే పనులు పూర్తిచేసి అప్పజెప్తానని చెప్తున్నాడు. గత నెల రోజులుగా ఎంపీడీవో కార్యాలయ అధికారులు సచివాలయాన్ని ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నారు. కార్యాలయం మార్చడానికి ప్రభుత్వ ఖాళీ భవనాల అన్వేషణలో పంచాయతీ అధికారులు ఉన్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి సచివాలయ పనులు పూర్తి కావడానికి సహకరించాల్సి ఉంది.

# రాజంపేట పార్లమెంట్ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

### - ప్రజాసమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలి
### - ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి వెల్లడి



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట పట్టణంలో బుధవారం రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పర్యటించారు.స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు.ఈ సందరరేగా ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబుకు కుప్పం మీద ఉన్న ప్రేమ తంబళ్లపల్లి నియోజకవర్గంపై లేదని,హంద్రీ – నీవా కాలువ లైనింగ్ పనులు అనంతరం నియోజకవర్గంలో చెరువులకు నింపాలని ఆయన కోరారు.ముదివేడు రిజర్వాయర్ పనులను మీరే పూర్తిచేయాలని,అధికారం మీ చేతుల్లోనే ఉందని తంబళ్లపల్లి నియోజకవర్గం ఆంధ్రాలో ఉందని గుర్తించాలని తెలుగుదేశం పార్టీ నేతలను ఎంపి మిథున్ రెడ్డి హితవు పలికారు.నియోజకవర్గంలో త్రాగు నీరు నిలువ ఉంచుటకు ముదివేడు రిజర్వాయర్ పనులను మేము చేపడితే తెలుగుదేశం పార్టీ వాళ్లు కోర్టులో పిటిషన్ వేసి ఆ పనులను నిలిపివేసి నిర్వాసితులకు మేమే డబ్బులు కట్టాలనడం ఎంతవరకు సమంజసమని ఎంపీ మిథున్ రెడ్డి ప్రశ్నించారు.రాజంపేట పార్లమెంట్ అభివ ృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని,ప్రజల పక్షాన వైఎస్ఆర్సిపి పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాధా ప్రదీప్ రెడ్డి,మాజీ ఎంపీపీ ఖలీల్ అహ్మద్, వైసీపీ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షుడు బైసాని చంద్రశేఖర్ రెడ్డి,నియోజవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడు రెడ్డి హరి, వైస్ ఎంపీపీ ఖాదరవల్లి, వైసీపీ పట్టణ అధ్యక్షుడు సి.ఆర్ చిన్నికృష్ణ కో– ఆప్షన్ మెంబర్ నాసర్, పేటీఎం బూత్ కమిటీ అధ్యక్షుడు కే.మంజునాథ రెడ్డి, హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కంచి బలరాం రెడ్డి, బసిరెడ్డి, హౌసింగ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కంచి సురేందర్ రెడ్డి, ఎంపీపీ మహమ్మద్,వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి ఆయుబ్ భాష, ఎంపీటీసీ నాగార్జున రెడ్డి, పట్టణ బూత్ కమిటీ అధ్యక్షుడు ఇంతియాజు, కంచి కోదండ, ఆర్.సి ఈశ్వర్ రెడ్డి, శ్రీ కుర్తిశంకర్ రెడ్డి, వైయస్సార్సీపి నాయకులు గుమ్మడికాయలు చాంద్ భాషా, సద్దాం, పాగొండ రఫీ, నక్క సంతోష్, బొమ్మసాని నవీన్, నిమ్మకాయల ప్రదీప్, బావ జాన్, సాయి, తరుణ్ రెడ్డి, బోయవీధి మంజు, తిరుమల కరుణాకర్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వాల్మీకులని ఎస్టీ జాబితా పునరుద్ధరణకి కృషి చేయండి

### - ఎంపీ మిథున్ రెడ్డికి వినతిపత్రం సమర్పణ

**బి.కొత్తకోట, మేజర్ న్యూస్:** వాల్మీకిలు గత 60 సంవత్సరాల నుండి ఎస్టీ పుణద్ధరణ కోసం పోరాటం చేస్తున్నామని అయినప్పటికీ న్యాయం జరగలేదని,వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు పార్లమెంటులో గళం వినిపించాలని ఎంపీ మిథున్ రెడ్డికి వాల్మీకి నాయకులు బుధవారం వినతిపత్రం అందజేశారు.గత పాలకులు వారి మేనిఫెస్టోలో కూడా వాల్మీకి ఎస్టీ అంశం పునరుద్ధరణ చేస్తామని హామీలు ఇస్తున్నారన్నారు.దయవుంచి మా వాల్మీకులను దశాబ్దాల కల అయిన ఎస్టీ జాబితా పునరుద్ధరణకై పార్లమెంట్ సమావేశల్లో ప్రస్థావిస్తూ ప్రైవేట్ బిల్లుకు మద్దతు తెలపాలని ఎంపీ మిథున్ రెడ్డిని కోరారు.ఈ కార్యక్రమంలో బి.కొత్తకోట మండల వాల్మీకి సంఘం నాయకులు నీరుగట్టి సుధాకర్, కాల్వపల్లి జయచంద్ర, లోడర్ అంజన్న,తలారి మంజునాథ్,నక్క సంతోష్ తదితరులు పాల్గొన్నారు.







## మత్తు వ్యసనాల నివారణకు సర్వోదయ వారి ఉచిత చికిత్స

**- నెల రోజులు ఉచిత వసతి,భోజనం ఏర్పాటు**

**- నిపుణుల పర్యవేక్షణలో ప్రత్యేక చికిత్స**

**- నెలలో రెండు రోజులు కుటుంబ సభ్యులను కలిసే అవకాశం**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని మదనపల్లి పట్టణం మరియు పరిసర ప్రాంతల నందు మత్తు - వ్యసన నివారణ చర్యలో భాగంగా పలు స్వచ్ఛంద సంస్థలు పనిచేస్తున్నాయి.అందులో భాగంగా సర్వోదయ మత్తు - వ్యసన నివారణ పునరావాస కేంద్రం మదనపల్లె యన్.వీ,ఆర్ లేఔట్,పుంగనూరు రోడ్డు మునిసిపల్ పార్క్ వద్ద నూతనంగా ప్రారంభించబడింది.ఇందులో మద్యం,ఇతర మత్తు వ్యసనాలకు బానిసైలన వారికి గుర్తించి వారివారి కుటుంబ సభ్యులు మత్తుపదార్థాలు వాడకం వలన కష్టాలకు గురవుతున్నారు.వారిని సర్యోదయ మత్తు నివారణ పునరావాస కేంద్రము నందు చేర్చుకోబడుతారు.వారికి డాక్టర్ పర్యవేక్షణలో ఉచితంగా తగిన చికిత్స ఇవ్వబడుతుంది.వారికి నెల రోజులు ఉచిత వసతి,భోజన సౌకర్యం కల్పించబడుతుంది. వారిని మంచి వ్యక్తులుగా చేసి సమాజంలో తలఎత్తుకొని తిరిగేలా చేయడం జరుగుతుంది.ప్రతి నెలా రెండుసార్లు వీరిని కుటుంబ సభ్యుల దగ్గరకు పంపించడం జరుగుతుంది.ప్రతి రోజూ 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకూ బాలబాలికలకు అవగాహన సదస్సు నిర్వహిస్తారు.మరిన్ని వివరాలకు మేనేజర్ యం.ఆర్.కుమారి 7670815433 నెంబరును సంప్రదించాలని పునరావాస నివాస కేంద్రం వారు కోరారు.

## వినియోగదారులు అవగాహన పెంచుకోవాలి: విఆర్డిఎస్ సురేంద్రారెడ్డి



**వీరబల్లి మేజర్ న్యూస్:** వినియోగ దారులు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంచుకోవాలని విఆర్డిఎస్ సురేంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దివీడు హైస్కూల్ నందు విఆర్డిఎస్ స్వఛరేద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందరరేగా హెడ్మాస్టర్ శివయ్య మాట్లాడుతూ వినియోగదారుల హక్కులపై విద్యార్థుల్లో సామాజిక చైతన్యాన్ని పెంపొందించడానికి విఆర్డిఎస్ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు.ప్రతి ఒక్కరు తమ హక్కులను తెలుసుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని వినియోగదారులకు సరైన ఉత్పత్తులు లేద సేవలు పొందేహక్కు ఉంటుందని వారు కొనుగోలు చేసే వస్తువులపై గ్యారంటీ, సేవల నాణ్యత మరియు వాడకం విషియాలను తెలుసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ సిబ్బంది కృపాకర్ నాయుడు, రాజగోపాల్, విజయ్ కుమార్ రెడ్డి, చెన్నకృష్ణ వెంకటరమణ, శివలక్ష్మి, గంగాధర్ రెడ్డి, రవీంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా దొరకదు అని అపోహలు వద్దు

**పెనగలూరు, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలంలోని ఈటీమార్పురం మరియు సిద్దవరం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని మండల వ్యవసాయ అధికారి సుబ్రమణ్య%శీ% తెలిపారు. వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతుసేవ కేంద్రాల్లో యూరియా, డిఏపి మరియు ఇతర రసాయనిక ఎరువులు అందుబాటులో ఉన్నాయి. కావలసిన రైతులు ఆయా రైతుసేవ కేంద్రాల సిబ్బందిని సంప్రదించగలరు. రైతుసేవ కేంద్రాల వారిగా కొండూరు -1 నందు 4 మెట్రిక్ టన్నులు కట్టవారి పల్లె నందు 2 మెట్రిక్ టన్నులు, పొందలూరు నందు17మెట్రిక్ టన్నులు ఓబిలి నందు 25 మెట్రిక్ టన్నులు,పెనగలూరు -2 నందు 9.5మెట్రిక్ టన్నులు మొత్తం. 58 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది కావున రైతులు ఎటువంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు అని మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు.



## రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరల కోసమే రైతు బజార్

**- ఏఎంసీ ఛైర్మన్ పురం**



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు మండలం లోపండించిన పంటలు రైతులు గిట్టుబాటు ధరలకు విక్రయించుకోవ డానికి రైతు బజారు నిర్మించనున్నట్లు ఏఎంసీ ఛైర్మన్ పురం రామమూర్తి తెలిపారు. పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, సిబ్బందితో ప్రతినెలా జరిగే సర్వసభ్య సమావేశం మార్కెట్ యార్డ్ ఇంచార్జ్ కార్యదర్శి, హరినాథ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎంసీ ఛైర్మన్ పురం రామమూర్తి పాల్గొన్నారు. మునపటి సమావేశాలు, తీసుకున్నటువంటి, భవిష్యత్తులో తీసుకోవాల్సిన నిర్ణయాలుపై చర్చలు జరిగాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ గౌరవ అధ్యక్షులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు,రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలకు విక్రయించుకోవడానికి రైతులకు అనుకూలంగా 1కోటి 36 లక్షల రూపాయల వ్యయంతో రైతు బజార్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే పై అధికారులకు ప్రతిపాదనలు పంపించామని త్వరలో రైతు బజార్, రైతు మార్కెట్ యార్డ్ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ పి. సురేంద్ర రెడ్డి,డైరెక్టర్లు ఎన్, అమర్నాథ్ రెడ్డి, కలప రవి, గోళ్ళ కిషోర్ నాయుడు, ఎన్, సుబ్బయ్య, పి. రహమతుల్లా,ఎం.సాధన, లక్ష్మీకాంతమ్మ, జి.అనురాధ, ఓ. రమాదేవి, ఏ. అనిత, ఎం. రజిని శ్రీ, ఎస్. శివమ్మ, ఎం. కృష్ణమూర్తి, మార్కెట్ యార్డ్ సూపర్వైజర్ జి. భగవాన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## వూల్లెమియా సంస్థతో మిట్స్ యూనివర్శిటీ అవగాహన ఒప్పందం

**- వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ వెల్లడి**

కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) విభాగం వారు మిట్స్ ఐ.ఐ.ఐ.సి వారి ఆధ్వర్యంలో బెంగళూరుకు చెందిన వూల్లెమియా ఇన్ఫోసిక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల మధ్య పరిశ్రమ%-%విద్యా సహకారాన్ని బలోపేతం చేయడానికి బుధవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ తెలిపారు.వూల్లెమియా ఇన్ఫోసిక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సిఈఓ చరణ్ గుడివాడ మరియు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ లు అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు.ఈ సందర్భంగా చరణ్ గుడివాడ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక ప్రపంచంలో సురక్షితమైన మరియు విశ్వసనీయమైన డిజిటల్ వ్యవస్థల కోసం కృత్రిమ మేధస్సుతో కూడిన సైబర్ సెక్యూరిటీ వ్యవస్థ అనివార్యమైందన్నారు. ఏఐ ఆధారిత సెక్యూరిటీ వ్యవస్థలు భారీ పరిమాణంలో ఉన్న నెట్వర్క్,యూజర్ డేటాను వేగంగా విశ్లేషించి అనుమానాస్పద కార్యకలాపాలను తక్షణమే గుర్తించగలవన్నారు.మెషిన్ లెర్నింగ్ ద్వారా గత దాడుల నుంచి నేర్చుకుని,ఫిషింగ్,మాల్వేర్,ర్యాన్స మ్వేర్,జీరో-డే అటాక్స్ వంటి కొత్త తరహా బెదిరింపులను ముందుగానే గుర్తించి నివారించడంలో ఏఐ కీలక పాత్ర పోషితుందన్నారు.సైబర్ సెక్యూరిటీలో ఏఐ నేర్చుకోవడం ద్వారా విద్యార్థులకు పరిశ్రమకు అవసరమైన ఆధునిక నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవడంతోపాటు ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు.సెక్యూరిటీ ఆపరేషన్ సెంటర్లు (ఎస్.ఓ.సి),క్లౌడ్ సెక్యూరిటీ,ఎథికల్ హ్యాకింగ్,అనుమానాస్పద ఘటనలకు సంబంధించిన ఆధారాలను గుర్తించే ప్రక్రియ వంటి రంగాల్లో ఏఐ కీలక పాత్ర పోషిస్తున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు ఇంటర్న్షిప్‌లు,అకాడమిక్ ప్రాజెక్టులు,ప్లేస్మెంట్ ట్రైనింగ్ మరియు ప్లేస్మెంట్ ఆఫర్లలో అవకాశాలను అందించడం,విద్యా మరియు వృత్తిపరమైన వృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా ఉందని ఆయన అన్నారు.అకాడమియా మరియు పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడం,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మెషిన్ లెర్నింగ్‌లో విద్యార్థులకు అత్యాధునిక పరిజ్ఞానం మరియు నైపుణ్యాలను సమకూర్చడం కోసం ఈ ఎమ్ఓయు మరో మైలురాయిని సూచిస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ పద్మ,కో-ఆర్డినేటర్ షాయాజ్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో నిత్యకృషీవలుడు పఠాన్ ఖాదర్ ఖాన్

**- పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా ఎంపికే నిదర్శనం**

**- మార్పూరి సుధాకర్ నాయుడిచే ఘనసన్మానం**

మదనపల్లె,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్ ను టిడిపి మదనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మార్పూరి సుధాకర్ నాయుడు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. బుధవారం స్థానిక సొసైటీ కాలనీలోని ఆయన స్వగృహానికి పఠాన్ ఖాదర్ ఖాన్ ని ఆహ్వానించి,పార్టీకి ఖాన్ చేసిన సేవలను అధిష్టానం గుర్తించి,సముచిత స్థానం కల్పించిందన్నారు.ఈ సందర్భంగా సుధాకర్ నాయుడు మాట్లాడుతూ పార్టీలో కుల మతాలకు అతీతంగా అందరితో సమన్వయం చేసుకుంటూ,పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో తెలుగుదేశం పార్టీని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు.పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలోను, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మైనార్టీ నాయకుడిగా ఖాదర్ ఖాన్ పార్టీకి విధేయుడుగా అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు.దీంతో ఖాదర్ ఖాన్ సేవలను పార్టీ గుర్తించి ఇప్పటికే హజ్ కమిటీ ఎపి రాష్ట్ర డైరెక్టరుగా నియమించడం జరిగిందన్నారు.అలాగే మరింత బాధ్యతగా పార్టీకి సేవలు అందిస్తాడనే ఆశయంతో రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.అనంతరం పఠాన్ ఖాదర్ ఖాన్ మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త పెద్దలు సుధాకర్ నాయుడు ఆశీస్సులు వారి సలహాలు,సూచనలను తీసుకొని పార్టీకి సేవలు అందిస్తామన్నారు. అన్నివర్గాల ప్రజలకు పార్టీ సేవలను దగ్గర చేసి,పార్టీని మరింత బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు.తనకు అవకాశం కల్పించిన పార్టీ అధిష్టానానికి,ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు,తనను సన్మానించి ప్రోత్సహిస్తున్న సుధాకర్ నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు ప్రభాకర్,రవి సుండుపల్లి,మాజీ ఎంపీపీ జెకే వెంకట రమణ,రమేష్,రియల్ ఎస్టేట్ రెడ్డి రామ్ రాయల్,మహేంద్ర,రఘులు పాల్గొన్నారు.



## మాజీ సీఎం జగన్ ను కలిసిన మైనారిటీ నాయకుడు ఆబీద్



**పీలేరు మేజర్ న్యూస్:** మాజీ సీఎం జగన్ ను కలిసిన మైనారిటీ నాయకుడు ఆబీద్ పట్టణానికి చెందిన జిల్లా వైసీపీ పంచాయతీ రాజ్ విభాగం ఉపాధ్యక్షుడు ఆబీద్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం పులివెందులకు వచ్చిన మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మంగళవారం ఆయన కలిశారు. ఈ సందరరేగా గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో మైనారిటీలకు ప్రత్యేక గౌరవం లభించిందని, ప్రభుత్వ పాలనలోనూ సముచిత స్థానం కల్పించారని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ద ృష్టికి అబిద్ తీసుకెళ్లి క ృతజ్ఞతలు తెలిపారు.

## ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ తప్పని సరి

### -ఎస్ఐ మల్లికార్జున రెడ్డి



**నందలూరు మేజర్ న్యూస్:** వాహనదారులు హెల్మెంట్ మరియు వాహనాలకు సంబంధించిన పేపర్ లు తప్పనిసరి అని నందలూరు ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి తెలిపారు. బుదవారం కడప రేణిగుంట జాతీయ రహదారిపై వ్యవసాయ మార్కెట్ చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ చేశారు. ఈ సందరరేగా ఆయన జాతీయ రహదారిపై వెళ్ళు వాహనాలు ఆపి తనిఖీ చేసి వాహనాలకు సంబంధించిన రికార్డు లను పరిశీలించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ మరియు కారు లో వెళ్లి వారు సీట్ బెల్ట్ వాడాలని తెలిపారు. రికార్డ్స్ లేని వారికి చలనాలు వేయడం జరిగింది. హెడ్ కానిస్టేబుల్ లు విజయ్ కుమార్, కొండారెడ్డి, కానిస్టేబుల్ దిలీప్ లు పాల్గొన్నారు.

## రైతులకు వరం కిసాన్ ధన్ ఆరోగ్య యోజన

**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** నందలూరు రైతులు కిసాన్ ధన్ ఆరోగ్య యోజన భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పివిఆర్ గ్రూప్ ఆర్గనైజెషన్స్ ఆధ్వర్యంలో నందలూరు మండలం, టంగుటూరు, చింతకాయలపల్లి, పొత్తపి రైతులకు అవగాహన కల్పించారు. కిసాన్ ధన ఆరోగ్య యోజన ప్రయోజన పథకం రైతుల కోసం ప్రత్యేక ఇన్సూరెన్స్ పథకం. ఈ పథకం ద్వారా రైతులు సభ్యత్వం తీసుకోవడం వల్ల రైతుల సహాయం కోసం రైతులకు రూ.25,000 వేలు వరకు పంట నష్టపరిహారం , రూ.50,000 వేల రూపాయలు వరకు రైతుకు ఏదైనా ప్రమాదం జరిగితే ప్రమాద బీమా, 3 లక్షల వరకు ప్రమాద మరణంతో పాటు పీటీడీ, పీపీడీ కవర్ చేయబడతాయన్నారు. అదేవిధంగా కిసాన్ ధన్ సభ్యత్వ కార్డు పొందిన వారికి సి ఎస్ ఆర్ ఫండ్ ద్వారా 30 శాతం సబ్సిడీతో పశువుల షెడ్ల నిర్మాణానికి మరియు పుట్టగొడుగుల పెంపకం, పాల సేకరణ కేంద్రాలు, ఫిషరీస్ మొదలగు వాటికి సి ఎస్ ఆర్ ఫండ్ ద్వారా సబ్సిడీతో ఇవ్వడం జరుగుతుంది దీనికి సంబంధించిన పూర్తి వివరాల కోసం మీ మండల కోఆర్డినేటర్ని సంప్రదిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య, నెల్లూరు జిల్లాల ఇంచార్జ్ ఎన్ వెంకటేశ్వర్లు, రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బి నాగేంద్రప్రసాద్, కోఆర్డినేటర్స్ జి మానస, సి అక్షయ, సి చరిత, కే దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సిద్ధవటం మండల సమస్యలపై మంత్రికి వినతి

### -బీసీ సెల్ అధ్యక్షులు చెంచయ్య నాయుడు

**సిద్ధవటం, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని మంగళవారం విజయవాడ లోని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల సమస్యలపై వినతి పత్రం సమర్పించామని రాజంపేట నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కాలే చెంచయ్య నాయుడు తెలిపారు ఈ సందరరేగా ఆయన మండలంలోని మిట్టపల్లి గ్రామంలో తన నివాసంలో మాట్లాడుతూ టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు సూచన మేరకు అన్నమయ్య జిల్లా టిడిపి ఇంచార్జ్ రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని కలిసి పలు మండల సమస్యలపై వినతి పత్రం సమర్పించామని క డ పాయపల్లె నందు పెన్నా వరద బీభత్సంలో రైతుల భూములు కోతకు గురై పోయాయిని భూములు కోతకు గురికాకుండా శాశ్వత పరిష్కారం కొరకు రివిట్మెంట్ నిర్మాణ పనులు మంజూరు చేయాలని మంత్రి ద ృష్టికి తీసుకెళ్లామని భాకరాపేట నుండి రహదారి విస్తరణ పనులు చేపట్టాలని అమరావతికి అతి తక్కువ, కి, మీ, వ్యవధిలో ఉన్న ఈ రహదారిని రోడ్డు విస్తరణ పనులు మంజూరు చేయాలని, మంత్రి ద ృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు ప్రజలకు ఎన్నికల వాగ్దానం లో ఇచ్చిన ప్రతి హామీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమలైపోతున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగ ముని రెడ్డి , నాగభూషణం తదితర టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆవుల షెడ్లను తొలగించి స్థలాన్ని ఆక్రమించాలని చూస్తున్నారు

- దౌర్జన్యం చేస్తూ భయభ్రంతులకు గురిచేస్తున్నారు
- పోలీసుల ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారు
- రూరల్ సీఐకి బాధితురాలు చైతన్య ఫిర్యాదు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మాకు పూర్వీకుల నుండి సంక్రమించిన భూమిలో ఐదు షెడ్లు నిర్మించుకొని పాడి ఆవులను పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నామని అయితే షెడ్లను తొలగించి మా భూమిని ఆక్రమించుకోవాలని చూస్తున్నారని రామసముద్రం మండలం,నారేవారిపల్లెలో నివాసముండే మర్రిమాను రామకృష్ణ కుమారుడు ఎం.వాసు ఆయన భార్య ఎం.చైతన్యలు బుధవారం మదనపల్లి రూరల్ సీఐ రవి నాయక్ కి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా మా స్వాధీనంలో ఉండే భూమిలో ఆవుల షెడ్లను నిర్మించి జీవనం సాగిస్తున్నామన్నారు.అయితే రామసముద్రం కస్బాకి చెందిన లేట్ రెడ్డివారి బాబా రెడ్డి కుమారుడు ప్రదీప్ రెడ్డికి మా స్థలంపై కన్ను పడిందని,ఇటీవల దౌర్జన్యంగా మాషెడ్లను తొలగించి ఆక్రమించుకోవా లని పలు ప్రయత్నాలు చేశారన్నారు.అంతేకాకుండా మాపైనే అక్రమ కేసులు బనాయించారన్నారు.దీనిపై గతంలో రామసముద్రం ఎస్సై,మదనపల్లె రూరల్ సీఐకి ఫిర్యాదు చేయగా వారు ఆ స్థలానికి వచ్చి పరిశీలించాలన్నారు.పోలీసులు సైతం ఆ స్థలంలో ప్రవేశించ కూడదని ప్రదీప్ రెడ్డిని హెచ్చరించారన్నారు.పోలీసుల ఆదేశాలను సైతం ప్రదీప్ రెడ్డి బేఖాతరు చేసి ఈ నెల 23వ తేదీ మంగళవారం రాత్రి సుమారు 200 మంది అనుచరులతో వచ్చి మారణాయుధాలతో బెదిరించారని,షెడ్లను తొలగించకపోతే చంపేస్తామని బెదిరిస్తున్నారని కన్నీటి పర్యంతమయ్యారు.అంతేకాకుండా అక్కడ ఉన్న నా భర్త సోదరులు జనార్దన్,శ్రీనివాసులు,రామచంద్రలను బెదిరించి 15 రోజులలోపు ఖాళీ చేసే విధంగా తెల్ల పేపర్ మీద సంతకాలు చేయించుకున్నారన్నారు.తాము భయపడి 100కు ఫోన్ చేయగా పోలీసులు అక్కడికి చేరుకొని వారిని అక్కడ నుండి పంపించి వేశారన్నారు.ప్రదీప్ రెడ్డి వారి అనుచరుల నుండి మా కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని వారిపై కఠిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని సిఐకి విజ్ఞప్తి చేశారు.దీనిపై సిఐ స్పందిస్తూ ఆ స్థలానికి తాము వచ్చి రికార్డులను పరిశీలించి న్యాయం చేస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.

## వెలుగు సంస్థలో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

- ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి దిక్సూచి
- సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి వెల్లడి





**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థ సేవ సదన్‌లో బుధవారం దివ్యాంగులు,వృద్ధులు వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంతో అట్టహాసంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు.ముందుగా వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి గీతాలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభించి యేసు క్రీస్తు యొక్క జననం యొక్క ప్రత్యేకతను చిన్నారులు,వృద్ధులకు వివరించారు.యేసు క్రీస్తు ఈ లోకానికి వచ్చి పాపులను క్షమించి,వారికి నూతన జీవితాన్ని ఇచ్చారని తెలిపారు.తరువాత వార్డెన్ స్వీటీ,ఏఎన్ఎం గీతాంజలి, అనుపమ కలసి ప్రత్యేక పాటలతో శ్రోతులను అలరించారు.చిన్నారులు యేసు యొక్క జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ నృత్యప్రదర్శన చేసి అందరినీ అలరించారు.అందరూ కలసి క్రిస్మస్ ట్రీని ఏర్పాటు చేసి దానిని చక్కగా అలంకరించారు.కుల,మతాలకు అతీతంగా వెలుగు సంస్థలో ఈ క్రిస్మస్ వేడుకలు ఇలా అందరితో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి తెలిపారు.అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి అందరి పంచిపెట్టారు.వెలుగు సిబ్బంది దివ్యాంగులు మరియు వృద్ధులతో కలిసి ఉత్సాహంగా ఏసుక్రీస్తు యొక్క జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి,ఈసీ మెంబర్ సుజాత,ప్రిన్సిపాల్ లీనా కుమారి,వార్డెన్ స్వీటీ,సోషల్ వర్కర్ గీత,ఏఎన్ఎం గీత,వృద్దులు,చిన్నారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలకు స్వఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం

### - ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణ ప్రజలకు స్వఛమైన తాగునీరు అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం చేశారు.బుధవారం పట్టణంలోని గొల్లపల్లి శేషసాయి కళ్యాణ మండపం ఎస్సీ కాలనీ నందు 14 లక్షల రూపాయలతో మినరల్ వాటర్ ప్లాంటును ప్రజలకు అంకితం చేస్తూ రూ.25 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేశారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామన్నారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా పట్టణాన్ని అన్నివిధాలా అభివ ృద్ధి చేస్తున్నామని,దీనిని ఓర్వలేని వైసిపి వారు అనవసర విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.ప్రజాసమస్యల పరిష్కారం,నియోజకవర్గం అభివ ృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రమీల,కౌన్సిలర్ ప్రసాద్ బాబు, టిడిపి నాయకులు జంగాల వెంకటరమణ,బొమ్మిశెట్టి పురుషోత్తం, యర్రబెల్లి వెంకటరమణారెడ్డి,శ్రీరామ సహదేవ నాయుడు,కొప్పల హరినాథ్,తమ్మిశెట్టి రామకృష్ణ, బీదం గురునాథ్ యాదవ్, ఇంతియాజ్,బాబ్జి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.






## జిల్లా కేంద్రం సాధించేవరకు విశ్రమించేది లేదు

### -నిమ్మరసం ఇచ్చి నిరసన దీక్ష విరమింపజేసిన చమర్తి



**రాజంపేట,మేజర్ న్యూస్:** రాజంపేట కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఊటుకూరు, భువనగిరి పల్లె,వెంకట్రాజంపేట, గాలివారి పల్లె, సున్నపురాళ్లపల్లె గ్రామాలకు చెందిన నాయకులు మరియు గ్రామస్తులు,15వ రోజు నిరాహార దీక్ష చేయగా దీక్ష శిబిరాన్ని సందర్శించి తన సంపూర్ణ మద్దతును ప్రకటించి, అనంతరం నిమ్మరసం ఇచ్చి దీక్షను తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు విరమింపజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షల మేరకు రాజంపేట జిల్లా కేంద్రంలో ప్రకటించాలని, న్యాయమైన డిమాండ్ నెరవేర్చాలని, గత ప్రభుత్వాన్ని అనాలోచిత ఆలోచనలతో అన్యాయమైన రాజంపేట న్యాయం చేయాలని, అందుకు ఉద్యమంలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని వారు తెలియజేశారు.

## జెఎన్టియుఏ సౌత్ జోన్ హాకీ జట్టుకు ఆదిత్య విద్యార్థుల ఎంపిక

### - అభినందించిన కళాశాల యాజమాన్యం



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు టి.తరుణ్ రెడ్డి,బీటెక్ సెకండ్ ఇయర్ (ఈసీఈ) మరియు సి.హిమేష్ రెడ్డి బీటెక్ మొదటి సంవత్సరం,(ఈసీఈ) శనివారం జెఎన్టియుఏసి కలికిరి ఇంజనీరింగ్ కళాశాల నందు జరిగిన జెఎన్టియుఏసి సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ హాకీ (పురుషుల) జట్టుకు ఎంపికయ్యారు.ఈ సందరరేగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి విద్యార్థులుని అభినందిస్తూ భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కళాశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని విధ్యార్థులను అభినందించారు.కళాశాల చైర్మన్ ఆర్.రామ్మోహన్ రెడ్డి మరియు ప్రెసిడెంట్ ఎం.నాగ మల్లారెడ్డి,ప్రిన్సిపల్ డాక్టర్.పి. రాయుడు మరియు ఈసీఈ విభాగం డాక్టర్ కె.వెంకట వరప్రసాద్ మరియు మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం డాక్టర్.ఎ.విజయ్ భాస్కర్ నాయుడు మరియు ఫిజికల్ డైరెక్టర్లు ఆర్.సురేంద్రబాబు,ఎస్.జబీవుల్ల వివిధ విభాగాధిపతులు,అధ్యాపకులు మరియు తన సహచర విద్యార్థులు హిమేష్ రెడ్డిని మరియు తరుణ్ రెడ్డిని అభినందించారు.

## టిడిపి పార్లమెంటరీ కార్యదర్శిగా గంటా గోపి



**నందలూరు మేజర్ న్యూస్:** తెలుగు దేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ నియోజక వర్గ కార్యదర్శిగా గంటా గోపాల కృష్ణ (గంటా గోపి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . తెలుగు దేశం పార్టీ తనపై నమ్మకంతో ఈ పదవి ఇవ్వడం జరిగిందని, ఈ పదవి తో తనకు భాధ్యత పేరిగిందని, నాకు సహకరించిన రాజంపేట నియోజక వర్గ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజుకు అలాగే అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. తెలుగు దేశం పార్టీ నియోజక వర్గంలో రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా చేసుకుని ముందుకు పోయేలా కార్యకర్తల తో కలసి పని చేస్తానని అన్నారు.





## రాజు స్కూల్ లో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**రాజంపేట,మేజర్ న్యూస్:** క్రీస్తుమార్గం అనుసరణీయమని రాజు హై స్కూల్ సీఈఓ గుంటిమడుగు రఘురామ రాజు, అకడమిక్ ఇంచార్జ్ వై.శేషారెడ్డి, హెడ్ మాస్టర్ వి.మోహన్ రెడ్డి తెలిపారు. పట్టణంలో ఉన్న రాజు హై స్కూల్స్ రెండు బ్రాంచ్ లలో బుధవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రఘురామరాజు, శేషారెడ్డి, మోహన్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచి తోటి వారిని ప్రేమించడం, దయా, క్షమా గుణాలను అలవర్చుకోవాలని తెలిపారు. అలాగే తగ్గింపు స్వభావం కలిగి ఉండాలని సూచించారు. అనంతరం క్రిస్మస్ కేక్ ను కట్ చేసి విద్యార్థులకు తినిపించి పండుగ సంతోషాన్ని పంచుకున్నారు. ఇదిలా ఉంటే పలువురు విద్యార్దులు క్రిస్మస్ తాత వేషధారణతో అలరించారు. ఇంకొంత మంది విద్యార్థులు క్రీస్తు జనన ఆవశ్యకతను తెలియచేశారు.




ఈకార్యక్రమంలో బ్రాంచ్ -2 హెడ్ మాస్టర్ బాలగంగాధర్ నాయుడు, ఉపాధ్యాయులు సోనీ, ఫర్హాన, కృష్ణవేణి, గాయత్రి, జ్యోతి, రతిదేవి, రాజేశ్వరి, చంద్రకళ, మాలతి, చందన, నాగమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి

### -ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలకు అవగాహన అవసరం

### -డీఆర్వో మధుసూదన్ రావు




**రాయచోటి ప్రతినిధి,మేజర్ న్యూస్:** వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేలా అధికారులు నిరంతరం చర్యలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు సూచించారు.బుధవారం ఉదయం రాయచోటి డైట్ కళాశాలలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డి ఆర్ ఓ మధుసూదన్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల హక్కులను పరిరక్షించడం, తప్పుదోవ పట్టించే ప్రకటనలు, లోపభూయిష్ట ఉత్పత్తుల నుండి రక్షణ కల్పించడం, ఫిర్యాదులకు సత్వర పరిష్కారం అందించడం వినియోగదారుల సంరక్షణ చట్టం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ ఏడాది జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని డిజిటల్ న్యాయం ద్వారా సమర్థవంతమైన మరియు వేగవంతమైన పరిష్కారం అనే ఇతివృత్తంతో జరుపుకుంటున్నా మని చెప్పారు. డిజిటల్ న్యాయ వ్యవస్థ ద్వారా సమయం ఆదా కావడమే కాకుండా వేగవంతంగా న్యాయం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ఆన్‌లైన్ లావాదేవీల్లో జరుగుతున్న మోసాల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సుమతి మాట్లాడుతూ తూకాల్లో మోసం జరిగినా, నాణ్యతలేని



వస్తువులు విక్రయించినా, రైల్వే, విమానయానం, విద్యుత్, గ్యాస్, కొరియర్ సేవలు, ఫుడ్ డెలివరీ, ఆన్‌లైన్ వ్యాపారాల్లో లోపాలు ఎదురైనా సంబంధిత వ్యక్తులు లేదా సంస్థలపై ఫిర్యాదు చేయవచ్చు న్నారు. డిజిటల్ న్యాయ వ్యవస్థ ద్వారా వినియోగదారుల కేసులకు సత్వర పరిష్కారం లభిస్తోందని తెలిపారు. ఇందుకోసం జిల్లా స్థాయిలో జిల్లా కమిషన్, రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర కమిషన్, జాతీయ స్థాయిలో జాతీయ కమిషన్‌లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్ననాటి నుంచే వినియోగదారుల హక్కులు, కొనుగోలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. పాఠశాలల్లో వినియోగదారుల క్లబ్‌ల ద్వారా ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులతో వినియోగదారుల ప్రతిజ్ఞ చేయించారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందరరేగా జిల్లాస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో ఆంగ్లం మరియు తెలుగు మీడియం వారీగా ప్రథమ బహుమతికి 5000, ద్వితీయ బహుమతికి 3000, తృతీయ బహుమతికి 2000 చొప్పున అందజేసి, ప్రశంసా పత్రాలు, మెడల్స్ విజేతలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పబ్లిక్ హెల్త్ నర్సింగ్ అధికారి శ్రీమతి శోభలత, జిల్లా తూనికల-కొలతల ఇన్‌స్పెక్టర్ శ్రీమతి దివ్య, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి షమీం భాష, రాయచోటి జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ షేక్ సుమయ, మదనపల్లి జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ చిరంజీవి, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్,డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మడితాటి నరసింహారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ బాలాజీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణ కృషి చేయండి

### - వన్ టౌన్ పోలీస్ స్టేషను తనిఖీలో డీఎస్పీ మహేంద్ర సూచనలు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** నేరాల నియంత్రణ,శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేయాలని డీఎస్పీ మహేంద్ర సూచించారు.బుధవారం ఆయన మదనపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషనును సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేశారు.ముందుగా డిఎస్పీకి సీఐ మహమ్మద్ రఫీ,ఎస్.ఐ అన్సర్ బాషాలు ఘనస్వాగతం పలికారు.ఈ సందరరేగా డిఎస్పి మహేంద్ర మాట్లాడుతూ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు నియంత్రించాలన్నారు.పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలన్నారు.సమస్యలను సత్వరమే పరిష్కరించి ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం పెంచాలన్నారు.అనంతరం పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

